కథ

# ప్రాప్తం

వాణిశ్రీ

లాయర్ విశ్వనాధ్ కోర్టుకి వెళ్ళడానికి రెడీ అయ్యాడు. నల్లకోటు భుజాన వేసుకుని కారెక్కబోతుండగా "సార్! హరిమోహన్‌గారు ఫోన్ చేశారు" అని కేక పెట్టాడు జూనియర్ రామచంద్రరావు.

హరినారాయణ మోహన్ విశ్వనాథ్‌కి క్లాస్‌మేట్.

అంతా హరిమోహన్ అని పిలుస్తుంటారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో సిన్సియర్ ఇంజనీర్ అని అప్పట్లో పెద్ద పేరు. రిటైరైనాక పక్షవాతం వచ్చింది. ఇంటికే పరిమితమయ్యాడు. లేకపోతే ఏదైనా పెద్ద కంపెనీలో కన్సల్టెంట్‌గా వుండి వుండేవాడు.

"ఏమైంది వాడికి? ఆరోగ్యం బాగా లేదేమో? భార్య గూడా లేదు. పనివాళ్ళతో కాలం నెట్టుకొస్తున్నాడు" అనుకుంటూ ఆఫీస్ రూమ్‌లోకి వెళ్ళి రిసీవర్ చేతిలోకి తీసుకుని "హలో..హరీ!" అన్నాడు.

"ఈవెనింగ్ ఒకసారి ఇంటికి రా!" హీన స్వరంతో అన్నాడు హరిమోహన్.

"ఏంటి సంగతి? ఆరోగ్యం బాగుంది కదా?" అని అడిగాడు.

"ఏం బాగులే.." అన్నాడు హరిమోహన్.

"సరే! నువ్వేం వర్రీ పడకు. నేను ఈవెనింగ్ తప్పక వస్తాను" అన్నాడు విశ్వనాథ్.

సాయంకాలం కోర్టు నుంచి వస్తూ హరిమోహన్ ఇంటికి వెళ్ళాడు విశ్వనాధ్.

నెలరోజులైంది హరిమోహన్ని చూసి అప్పటికి ఇప్పటికి ఏదో మార్పు కనిపించింది. మనిషి చాలా బలహీనంగా వున్నాడు. బెడ్‌మీద నుంచి లేవలేకపోతున్నాడు.

పనిమనిషి సీత జాగ్రత్తగానే చూసుకుంటున్నది.

విశ్వనాథ్‌కి కాఫీ పట్టుకుని వచ్చింది.

"ఏమిటి సంగతి?" అడిగాడు విశ్వనాథ్.

"నాకు పెరాల్సిస్ వచ్చి ఐదేళ్ళు దాటింది. ఆ జబ్బు వచ్చిన వాళ్ళు ఏడేళ్ళు మించి బతకరని చెప్పుకుంటారు"

"అందుకని దిగులు పెట్టుకున్నావా?" మందలింపుగా అన్నాడు విశ్వనాథ్.

హరిమోహన్ పేలవంగా నవ్వాడు.

"దిగులు పెట్టుకుని చేసేది ఏముంది?" అన్నాడు.

"అందుకని మామూలుగా వుండు. జరిగేది జరగక మానదు" అన్నాడు విశ్వనాథ్.

"నిన్న సాహితి వచ్చింది" అన్నాడు.

"ఏంటట?"

"ఏవుంది? దాని పరిస్థితి ఏం బాగా లేదు. దాని మొగుడు తాగుడికి అడిక్ట్ అయ్యాడు. ఉన్న ఒక పిల్లకైనా, పెళ్ళి చేసే పరిస్థితి కనిపించడం లేదు. దాన్ని డిగ్రీ వరకు ఎలాగో చదివించారు. ఇప్పుడు ఫార్మాస్యూటికల్ కంపెనీలో జాబ్ చేస్తోంది" అన్నాడు హరిమోహన్.

"ఇప్పుడు మనం చేసేది ఏముంది? అప్పట్లో మనం ఇంజనీర్ సంబంధం చెయ్యాలనుకున్నాం. కానీ సాహితి నీ మాట కాదని కులం తక్కువ వాడితో వెళ్ళిపోయింది. ఇప్పుడు ఏడ్చి ఏం ప్రయోజనం?" కోపంగా అన్నాడు విశ్వనాథ్.

"దాని ఖర్మ అట్లా కాలింది. కాని దాని కూతురు అన్యాయమై పోకుండా చూడాలి. ఆ పిల్లని చూస్తే నాకు కడుపు తరుక్కుపోతుంది. ఏ బి.టెక్కో చదివించి వుంటే మన సారథి దాన్ని అమెరికా తీసుకెళ్ళి మంచి జాబ్ ఇప్పించేవాడు కదా!" అన్నాడు హరిమోహన్.

"సరే! ఇప్పుడేం చేయాలనుకుంటున్నావు? నీ మాట కాదని లేచిపోయిన కూతురికి ఈ ఇల్లు రాసిచ్చేద్దామనుకుంటున్నావా? నీ నిజాయితీ వల్ల దబ్బు సంపాదించక పోగా, తాతల నాటి ఈ ఇల్లయినా నువ్వు పోయేవరకు అట్టిపెట్టుకో. ఏదో ఏడుస్తోందని జాలిపడి రాసిచ్చావనుకో నిన్ను ఇంట్లో నుంచి తన్ని తగలేసి అమ్ముకుంటాడు నీ అల్లుడు. వాడుట్టి త్రాష్టుడు" అన్నాడు విశ్వనాధ్.

"నేనంత తెలివి తక్కువ పని చెయ్యనులే. ఎప్పటికైనా సారధి అమెరికా నుంచి వస్తే ఎక్కడుంటాడు? ఈ ఇల్లు వాడికే. కావాలంటే రీమోడల్ చేసుకుంటాడు"

"సరే! నీ మనవరాలికి డబ్బేమైనా ఇవ్వాలనుకుంటున్నావా?"

"నా దగ్గర డబ్బెక్కడిది? కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో మెయిన్ రోడ్డుకి ఆనుకునే యం.ఐ.జి. క్వార్టర్ ఒకటి వుందిగా. అది నా మనుమరాలికి రాసిద్దామనుకుంటున్నాను" అన్నాడు హరిమోహన్.

"ఆ!..అప్పుడెప్పుడో ఇన్‌స్టాల్‌మెంట్‌లో తీసుకున్నానని చెప్పావు"

"అవన్నీ అయిపోయాయి. నా పేరుతో రిజిస్ట్రేషన్ కూడా అయింది"

"ఇప్పుడక్కడ మంచి రేటుంది"

"అప్పుడు ఎనభై ఆరు వేలనుకుంటాను"

"సరే! నువ్వు ఇప్పుడే రాసిచ్చావనుకో. వాళ్ళు అమ్ముకుని తినేస్తారు. పిల్ల పెళ్ళికైనా వుంచుతారో లేదో!"

"అందుకే నేనొక ఉపాయం ఆలోచించాను. ఇప్పుడు ఆ ఇల్లు శిరీష పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి వుంచుతాను. ఆ డాక్యుమెంట్లు నీ దగ్గర వుంచుతాను. శిరీషకు పెళ్ళయిన తర్వాత తాతగారి పెళ్ళి కానుక అని నువ్వు స్వయంగా అందజేయాలి" చెప్పాడు హరిమోహన్.

"శిరీష కూడా వాళ్ళమ్మలాగా ఎవర్నయినా ప్రేమించి పెళ్ళి చేసుకుంటే?"

"చేసుకోనీ? పెళ్ళంటూ చేసుకుంటుందిగా?" అని ఆయాసపడసాగాడు.

"సరే! నేను రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రెడీ చేసి తీసుకొస్తాను. సోమవారం వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుదాం" అన్నాడు విశ్వనాథ్.

హరిమోహన్ తల వూపాడు.

ooo

హరిమోహన్ హౌసింగ్ బోర్డులోని యం.ఐ.జి. క్వార్టర్ తన మనుమరాలు శిరీషకి గిఫ్ట్‌గా ఇస్తున్నట్లు రిజిస్ట్రేషన్ చేయించి డాక్యుమెంట్లు విశ్వనాథ్ చేతిలో పెట్టాడు.

"నా దగ్గర ఎందుకు? నీ దగ్గరే వుంచు" అన్నాడు విశ్వనాథ్.

"అలా కాదులే. శిరీష పెళ్ళప్పటికి నేను వుంటానో వుండనో?" పేలవంగా నవ్వుతూ అన్నా, ఇక నా పనైపోయిందనే భావం అతని ముఖంలో కనిపిస్తోంది.

"ఛ..అవేం మాటలు? నువ్వు తప్పకుండా నీ మనవ

రాలి పెళ్ళి చూస్తావు"

"సరే! వుంటే మనిద్దరం కలిసి పెళ్ళికి వెళ్దాం. గిఫ్ట్ ఇద్దాం" అన్నాడు హరిమోహన్.

"సరే! ఇక నేను బయల్దేరతాను" డాక్యుమెంట్లు బ్రీఫ్ కేస్‌లో సర్దుకుని బయల్దేరాడు విశ్వనాథ్.

"ఒక్క మాట. ఈ విషయం ఎవరికీ తెలియనివ్వకు. ఆఖరికి నీ భార్యా పిల్లలకు కూడా చెప్పవద్దు. ఎందుకంటే పెదవి దాటితే పృథ్వి దాటుతుందంటారు. పిల్ల పేరుతో ఆస్తి వుందని తెలిస్తే ఎవరి బుద్ధి ఎటు మారుతుందో చెప్పలేం!" అన్నాడు హరిమోహన్.

"నిజమే"

"ప్రామిస్ చెయ్యి. నీ మీద నమ్మకం లేక కాదు. నా తృప్తికోసం" అన్నాడు హరిమోహన్.

"భలేవాడివే! నేనీ విషయం ఇప్పుడే మర్చితాను. మళ్ళీ శిరీష పెళ్ళి అంటేనే గుర్తొస్తుంది. నా బ్రెయిన్ కంప్యూటర్" అని విశ్వనాథ్ హరిమోహన్ చేతిలో చెయ్యి వేశాడు.

○○○

హరిమోహన్‌తో తను ఆ విషయం మర్చిపోతానని మాటవరసకు అన్నాడే గాని విశ్వనాథ్ మనసులో పురుగులా తొలుస్తోంది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డు మీద యం.ఐ.జి. ఇల్లు అంటే బంగారమే. ఈమధ్యనే ఒక బట్టల షోరూమ్ కోసం మూడు కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మూడు వందల గజాల స్థలంలో ఇల్లు. అంటే గజం లక్ష పలుకుతోంది.

మూడు కోట్లు ఖరీదు చేసే ఆస్తి తన చేతిలో వుంది. మరి చెయ్యి జారిపోకుండా వుండాలంటే ఏం చెయాలి? లాయర్ విశ్వనాథ్ బుర్ర వేగంగా పనిచేస్తోంది.

చిన్నకొడుకు మాధవరావుని పిలిచి "మోడరన్ ఫార్మాస్యూటికల్ కంపెనీలో నీకు మెయింట్‌నెన్స్ ఇంజనీర్ జాబ్ వేయించాను. వెంటనే జాయినైపో" అన్నాడు విశ్వనాథ్.

మాధవరావు తల వూపాడు. తండ్రి మాటంటే పిల్లలకు సుగ్రీవాజ్ఞే.

శిరీష వుంటున్న పక్క ఇంటిలోనే ఒక ఇల్లు అద్దెకు తీసుకుని "నీ కంపెనీ మన ఇంటికి చాలా దూరం. రోజూ రావడం పోవడం టైమ్ వేస్ట్. అక్కడే వుండు. వారానికి ఒకసారి ఇంటికి వస్తూ పోతూ వుండు" అని చెప్పి శిరీష ఫోటో మాధవరావుకి ఇచ్చాడు.




మాధవరావు అయోమయంగా శిరీష ఫోటోవైపు చూశాడు. ఎందుకిచ్చాడో అర్థం కాలేదు. ఏదైనా పెళ్ళి సంబంధమా? అనుకున్నాడు.

"ఎవరు నాన్నా! ఈ అమ్మాయి?" అని ప్రశ్నించాడు తండ్రిని.


"అదే చెప్పబోతున్నా! నా క్లోజ్ ఫ్రెండ్ హరిమోహన్ మనవరాలు శిరీష ఫోటో ఇది. తన మనవరాలిని నా కోడలు చేసుకోమని వాడు కోరాడు. హరి మోహన్ అల్లుడు తాగుబోతు వెధవ. మనం వెళ్ళి పిల్లని అడిగితే లోకువ కట్టి నానామా టలు అంటాడు. అది నాకు ఇష్టం లేదు."

మాధవరావు కన్‌ఫ్యూజ్ అయిపోతు న్నాడు. అతనికి తాగుబోతులంటే పరమ అసహ్యం. అటువంటి వాడి కూతుర్ని తను చేసుకోవాలా? సరే! ఏదో సెంటిమెంట్ అను కున్నా మనం వెళ్ళి పిల్లని అడగడం ఏమిటి? వాళ్ళే వచ్చి మా పిల్లని చేసుకోమని కోరవచ్చు గదా? ఏమిటో అంతా గందరగోళంగా వుంది అనుకు




## గ్లామరస్ టాబు

హైదరాబాద్ అమ్మాయి టాబు నిన్నటి నవంబర్ 4వ తేదీకి 37వ ఏట ప్రవేశించింది. వయసు పెరుగు తున్న కొద్దీ తన గ్లామర్‌ని కూడా పెంచుకుంటూ వెళ్తున్న టాబు ఉత్తమ నటిగా కూడా ఇటీవల కాలంలో నేమ్‌సేక్, చీనీకమ్ లాంటి సినిమాల్లో తన టాలెంట్ నిరూపించుకుంది. హిందీలో దాదాపు యాభైకి పైగా సినిమాల్లో నటించి, తెలుగు తమిళ చిత్రాల్లో కూడా అడపాదడపా పాత్రల్ని పోషిస్తోంది. ఆమె తాజా తెలుగు చిత్రం 'ఇదీ సంగతి' ఆమెకి కొత్త గుర్తింపుని తెచ్చిపెడుతుందని సినీజనాలు అంటు న్నారు. ఈ సినిమాలో మనం సరికొత్త టాబుని చూడ వచ్చున్నమాట.



న్నాడు.

"ఇప్పుడు నువ్వు వుండబోతున్న ఇంటి పక్కనే వుంటున్నది శిరీష. నువ్వు ఎలాగైనా శిరీషని ప్రేమించి పెళ్ళివరకూ తీసుకెళ్ళాలి" అన్నాడు విశ్వనాథ్.

మాధవరావుకి మతిపోయింది. కొడుకు ప్రేమించా డని తెలిస్తే ఎగిరిపడే తండ్రులున్న ఈ రోజుల్లో తనే ఒక అమ్మాయిని ప్రేమించమని సలహా ఇచ్చే తండ్రి వుండడం నిజంగా గర్వకారణమే అనుకున్నాడు. స్నేహితుడికి ఇచ్చిన మాట కోసం తండ్రి పడే తపన చూసి ముచ్చటప డ్డాడు మాధవరావు.

"సరే! నాన్నా!" అన్నాడు.

"ఇంకొక మాట ఈ అమ్మాయి కూడా నువ్వు పని చెయ్యబోయే కంపెనీలోనే పనిచేస్తోంది. చెప్పింది గుర్తుం చుకో" అని హెచ్చరించాడు విశ్వనాథ్.

తలవూపాడు మాధవరావు.

తర్వాత కొడుకుని తీసుకెళ్ళి సాహితికి పరిచయం చేశాడు.

"సాహితీ! వీడు ఇక మీ పక్కింట్లో వుంటాడు. కంపెనీకి దగ్గరగా వుంటుందని ఇక్కడ వుంచుతు న్నాను. అదీగాక ఎటు పెళ్ళయ్యాక వేరేగా వుండాలి గదా! జాగ్రత్తగా చూసుకో! వీడు నీ తమ్ముడే అనుకో. నీకు తెలుసుగా మీ నాన్న, నేను ఎంత బాగా వుంటామో?" అన్నాడు విశ్వనాథ్.

"అయ్యో! మీరు అంతగా చెప్పాలా!" అన్నది సాహితి.

శిరీషను తండ్రీ కొడుకులకు పరి చయం చేసింది. ఆమెను ఎగాదిగా చూసి "లక్ష్మీదేవిలా వుంది. ఎవరింటికి కోడల వుతుందో వాళ్ళ ఇల్లు బంగారమవు తుంది" అన్నాడు.

శిరీష సిగ్గుపడింది.

ం ం ం

ఆరు నెలలు గడిచిపోయాయి. ఈ లోపలే హరిమోహన్ చనిపోయాడు.

ఒకరోజు సాహితి తన భర్తను వెంట బెట్టుకుని వచ్చింది. ఆమె చేతిలో శుభలేఖలు వున్నాయి. ఇంట్లోకి వెళ్ళి విశ్వనాథ్ భార్యకు బొట్టుపెట్టి "మా అమ్మాయి పెళ్ళి అత్తయ్యా! రాజరాజేశ్వరీ కళ్యాణమండ పంలో, మీరూ మావయ్య తప్పకుండా రావాలి" అన్నది శుభలేఖ చేతికి ఇస్తూ.

"అల్లుడు ఏం చేస్తాడు?" అడిగింది విశ్వనాథ్ భార్య.

"మా అమ్మాయి పనిచేసే కంపెనీలోనే పనిచేస్తాడు. వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు అత్తయ్యా! అబ్బాయి మంచివాడే" అన్నది సాహితి.

ఆ సమయంలో విశ్వనాథ్ ఇంట్లో లేడు. కోర్టులో వున్నాడు. ఇంటికి రాగానే భార్య చెప్పింది విని మతిపోయింది అతనికి.

కొడుక్కి ఫోన్ చేసి "ఏంట్రా ఇదంతా! ఆ శిరీష ఎవడ్నో లవ్ చెయ్యడం ఏంటి? నువ్వేం చేస్తున్నావురా దేభ్యం?" అని తిట్టాడు.

"వాడు నా ఫ్రెండే నాన్నా! గోపాల్, నా రూమ్మేట్. వాళ్ళిద్దరూ లవ్ చేసుకున్నారు. మనమేం చేస్తాం?" అన్నాడు మాధవరావు.

"వాడిని నీ రూమ్‌లో ఎందుకు వుంచుకున్నావురా తెలివితక్కువ దద్దమ్మా!"

"సగం రెంట్ ఇస్తానన్నాడు. అదీగాక ఒక్కడికే బోర్ కొడుతుంటే తోడుగా వుంటాడని.." అమాయకంగా చెప్పాడు మాధవరావు.

"నా కడుపున చెడబుట్టావురా! నువ్వొట్టి తెలివిత క్కువ దద్దమ్మవి. ఆ అమ్మాయి పనిచేస్తున్న కంపెనీలో జాబ్ వేయించి, ఇంటి పక్కనే ఇంట్లో పెట్టి లవ్ చెయ్యడం అంటే చేతగానోడివి నువ్వేం మగాడివిరా! నాన్న ఎందుకు చెప్పాడో! ఏంటో అని ఆలోచించక్క ర్లేదా!" విశ్వనాథ్ కోపంగా తిడుతూనే వున్నాడు.

మూడు కోట్లు జారిపోయాయే అనే బాధతో, కోపంతో మండిపోతున్నాడు విశ్వనాథ్.